భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి వేడుకలు

జిల్లాలో నాగుల పంచమి వేడుకలను శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఆలయాల వద్ద ఉన్న పాముల పుట్టల వద్దకు చేరుకుని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోసి పాయసాలను నైవేద్యంగా సమర్పించారు. అందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని నాగదేవతను వేడుకున్నారు. అనంతరం ఇళ్ల వద్ద భర్త, పిల్లలు, సోదరులకు ఆవుపాలతో కళ్లు కడిగి దీవెనలు తీసుకున్నారు. పలు చోట్ల ఆవుపాలను ఉచితంగా పంపిణీ చేశారు. – సాక్షి నెట్‌వర్క్


సాటాపూర్‌లో నాగదేవతకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు


రుద్రూర్‌లోని నాగ దేవత ఆలయం వద్ద పూజలు


వర్ని మండల కేంద్రంలో..


బోధన్‌లో ఏకచక్రేశ్వర కాలనీ నాగమ్మ ఆలయంలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు


రుద్రూర్‌లో బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఆవు పాల పంపిణీ


కిసాన్‌నగర్‌లో ..


నందిపేటలో పూజలు చేస్తున్న మహిళలు


ఆర్మూర్ టౌన్: పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు


ఆలూర్‌లో నాగ దేవత ఆలయంలో ..


నవీపేటలో పుట్టలో పాలు పోస్తున్న మహిళలు


ఎడపల్లి మండలం జానకంపేట గ్రామంలో..


పోతంగల్‌లో..


గాదేపల్లిలో..

క్లుప్తంగా

ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు ఫర్నిచర్ అందజేత



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫర్నిచర్ అందజేశారు. ఈ సందర్భంగా జీజీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గుజరాతి నివేదన్ మాట్లాడుతూ.. తమవంతు సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు సిద్ధమన్నారు. అందులో భాగంగానే అవసరమైన ఫర్నిచర్‌ను ట్రాఫిక్ సీఐ ఓడీ రమేష్‌కు అందజేశారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శ్ మాజీ అధ్యక్షుడు డీజే దయానంద్, బొచ్కర్ వేణు, జెస్సు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు..

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలోని తపస్వి స్వచ్ఛంద సంస్థలోని అనాథ పిల్లలకు(విద్యార్థులకు) హెచ్‌టూవో–యూఎస్‌ఏ, జేసీఐ అలుమ్ని క్లబ్ సంయుక్తంగా స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్‌టూవో– ఇండియా కో–ఆర్డినేటర్ విజయానంద్ మాట్లాడారు. సంస్థ సభ్యుడు గుండు నరేష్, లయన్ సుజాత సూర్యారాజ్, నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో తపస్వి సంస్థ కార్యదర్శి దిలీప్, డైరెక్టర్ లావణ్య, సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద శిబిరం

నందిపేట్ (ఆర్మూర్): కుద్వాన్పూర్‌లో గురువారం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్ ధన్వంతరి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. వృద్ధులకు సంబంధించిన వ్యాధులకు ఉచితంగా చికిత్స నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఆయుర్వేదిక్ డాక్టర్ యమున, డీపీఎం వందన, కార్యదర్శి నరేష్, ఫార్మాసిస్ట్ ఎన్ పురుషోత్తం, ఏఎన్‌ఎం అరుంధతి, తదితరులు పాల్గొన్నారు

మండపం నిర్మాణానికి భూమి పూజ

నందిపేట్ (ఆర్మూర్): మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీలో శుక్రవారం దుర్గాదేవి నూతన మండపం నిర్మాణం కోసం కేదారీశ్వర ఆశ్రమ వ్యవస్థాపకులు మంగి రాములు మహారాజు భూమి పూజ నిర్వహించారు. సుభాష్ నగర్ కాలనీ మండపం నిర్మాణానికి అవసరమైన భూమిని, నగదును కొందరు దాతలు విరాళంగా అందజేశారు. ఈ నూతన మండపానికి గ్రామ ప్రజలు విరాళాలు ఇచ్చి సహకరించి అమ్మవారి కార్యక్రమంలో పాత్రులు కావాలని మంగిరాములు మహారాజ్ కోరారు. దుర్గాదేవి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

భీమ్‌గల్: భీమ్‌గల్ నూతన తహసీల్దార్‌గా మహమ్మద్ షబ్బీర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మహమ్మద్ షబ్బీర్ ఇది వరకు మాక్లూర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహించేవారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీల్లో భాగంగా మాక్లూర్ నుంచి భీమ్‌గల్‌కు బదిలీపై వచ్చారు.

కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



బోధన్: కేంద్ర ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పట్టణ కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో వామపక్ష నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపద కాపాడుకుందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. నాయకులు శంకర్ గౌడ్, వరదయ్య, గంగాధర్ అప్ప, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అందని వారికి న్యాయం చేయాలి



రెంజల్(బోధన్): రెంజల్‌లోని కెనారా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం వల్ల రుణమాఫీకి అర్హులై ఉండి మాఫీ వర్తించని రైతులకు న్యాయం చేయాలని కోరుతూ బీజేపీ నాయకులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డీ మోహన్ రెడ్డితో కలిసి రైతుల స్థితిగతులను కలెక్టర్‌కు వివరించినట్లు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చుక్క రాజుగౌడ్ వివరించారు. కలెక్టర్ స్పందించి సంబంధిత బ్యాంకు అధికారులతో ఫోన్‌లో మాట్లాడినట్లు పేర్కొన్నారు. రెండు రోజుల్లో రుణమాఫీ అందక నష్టపోయిన రైతుల జాబితాను అందించాలని కలెక్టర్ బ్యాంకు అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. యువజన కాంగ్రెస్ జెండాను పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సాయిబాబాగౌడ్, సీనియర్ నాయకులు అయ్యప్పశ్రీను మాట్లాడారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు మొదలవుతున్న తరుణంలో రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వాలు ఆర్మూర్ నియోజకవర్గంలో నమోదు కావాలని ఆకాంక్షించారు. ఆర్మూర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు కొల వెంకటేష్, చిట్టిమధు, భూపేందర్, కౌన్సిలర్ రాము, తదితరులున్నారు.


జెండాను ఆవిష్కరిస్తున్న యువజన కాంగ్రెస్ నేతలు

భీమ్‌గల్: భారత యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకుడు నాగేంద్ర ఆధ్వర్యంలో భీమ్‌గల్ పట్టణంలో శుక్రవారం పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మహేష్, కార్యకర్తలు ఉన్నారు.

14న కాగడాల ప్రదర్శన

మాక్లూర్: కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 14 నిజామాబాద్ నగరంలో కార్మికులతో కలిసి కాగడాల ప్రదర్శన నిర్వహించనున్నట్లు సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ దేశెట్టి సాయిరెడ్డి వెల్లడించారు. శుక్రవారం బోర్గాం(కె)లో సాయిరెడ్డి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం దేశ సంపదనంత కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మికులు, రైతులు ముందుకు వచ్చి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యక్ష ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యమంలో భాగంగానే ఈ నెల 14న కాగడాల ప్రదర్శన ఉంటుందన్నారు. అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణాగౌడ్, సహాయ కార్యదర్శి డి.బస్సీ, తదితరులున్నారు.


మాట్లాడుతున్న దేశెట్టి సాయిరెడ్డి

కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం


ఎరాజ్‌పల్లిలో మొక్కలు నాటుతున్న అదనపు కలెక్టర్ అంకిత్


బోధన్ కోర్టు ఆవరణలో మొక్కలు నాటుతున్న న్యాయమూర్తులు

పారిశుధ్య నిర్వహణ, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న స్వచ్ఛదనం– పచ్చదనం నిర్విరామంగా కొనసాగుతోంది. శుక్రవారం అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామాల్లో మొక్కలు నాటారు. పలుచోట్ల విద్యార్థులతో కలిసి ర్యాలీలు నిర్వహించారు. పారిశుధ్యంపై కార్మికులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు. – సాక్షి నెట్‌వర్క్


మోర్తాడ్‌లో మొక్కలు నాటుతున్న అధికారులు


ఆర్మూర్‌లో .. మున్సిపల్ కమిషనర్ రాజు


కూనేపల్లిలో ఇంటి పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో వెంకటేశ్ జాదవ్


నాళేశ్వర్‌లో..


పెర్కిట్: మోడల్ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఫారెస్టు అధికారులు


మాక్లూర్‌లో .. జెడ్పీ సీఈవో ఉష

సమాచారం..

■ నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బోధన్ రూరల్/రెంజల్(బోధన్): తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా శనివారం నియోజకవర్గంలోని పలు సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రాజలింగం, ఏడీఈ బెనర్జీలు వేర్వేరుగా తెలిపారు. రెండో శనివారం రోజున ఆయా సబ్‌స్టేషన్‌లలో నిర్వహణలో లోపాలను సరిదిద్దుకునేందుకు కరెంట్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు చెప్పారు. రెంజల్ మండలం నీలా, తాడ్‌బిలోలి సబ్‌స్టేషన్‌లతో పాటు బోధన్ మండలం ఎరాజ్‌పల్లి, బోధన్, ఎడపల్లి మండలం ఠాణాకలాన్, సాలూర సబ్‌స్టేషన్‌ల పరిధిలోని గ్రామాలకు మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

రుద్రూర్ పరిధిలో..

రుద్రూర్: పోతంగల్, రుద్రూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లలో శనివారం రోజువారీ మరమ్మతులు చేపడుతున్నందున విద్యుత్ సరాఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఇంజనీర్‌లు శ్రీనివాస్, నర్సారెడ్డి వేర్వేరుగా ఓ ప్రకటనలో తెలిపారు. పోతంగల్ సబ్ స్టేషన్ పరిధిలో సాయంత్రం 3 నుంచి 5 గంటల వరకు, రుద్రూర్ సబ్ సబ్‌స్టేషన్ పరిధిలో 3.30 నుంచి 5 గంటల వరకు, రాయకూర్ సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు అంతరాయం ఉంటుందన్నారు.

వన మహోత్సవం



కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని అటవీ క్షేత్ర పరిధి కార్యాలయంలో శుక్రవారం వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. డీఆర్‌డీవో సాయాగౌడ్ హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో రవీందర్, ఎంపీడీవో రాజశ్రీనివాస్, ఏపీవో విద్యానంద్, నాయకులు బుచ్చిమల్లయ్య, సింగిరెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కెపాసిటర్లతో లోడు తగ్గుతుంది



మాక్లూర్: వ్యవసాయ మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవటం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై 30 శాతం లోడు భారం తగ్గి మోటార్లు కాలిపోకుండా ఉంటాయని డీఈ ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలో జరిగిన పొలంబాట కార్యక్రమంలో డీఈ పాల్గొని రైతులకు తగు సలహాలు, సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏడీఈ అశోక్, ఏఈ శ్రీనివాస్, రైతులు సాంబయ్య, డీలర్ శ్రీనివాస్, సుధాకర్, సుంకర రవి, వాసు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్యకు ఘన నివాళులు



బోధన్‌రూరల్: పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం, వామపక్ష నేత బుద్ధదేవ్ భట్టాచార్యకు బోధన్ డివిజన్ వామపక్ష నేతలు ఘన నివాళులర్పించారు. పెంటాకుర్దు గ్రామంలో సీపీఐ, సీపీఐఎం, వివిధ వామపక్ష పార్టీ నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యేశాల గంగాధర్, సాయినాథ్, ఎల్లయ్య, నాగభూషణం, లలిత, పోశవ్వ, సావిత్రి, రాజవ్వ, నాగయ్య, నరేష్ పాల్గొన్నారు.

ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఆర్మూర్‌టౌన్: ఈ నెల 25న ఇస్కాన్ ఇందూర్ ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. శుక్రవారం ఆర్మూర్ పట్టణంలో ఇస్కాన్ ప్రతినిధులు ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఇస్కాన్ ప్రతినిధులు మాట్లాడారు. ఇస్కాన్ ప్రతినిధులు, భక్తులు తదితరులున్నారు.

అడవుల సంరక్షణ మనందరి బాధ్యత



డొంకేశ్వర్(ఆర్మూర్): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, అడవుల సంరక్షణ మనందరి బాధ్యత అని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం వర్ని చౌరస్తాలో గల జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో నిర్వహించిన 75వ వన మహోత్సవంలో భాగంగా స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. అంతకు ముందు ఫారెస్టు అధికారులు, విద్యార్థులతో కలిసి నగరంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మొక్కలను నాటి వాటిని సంరక్షించకపోతే భవిష్యత్ తరాలకు ఇబ్బందిగా మారుతుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో మొక్కను నాటాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని, దీనిని అందరూ ఉద్యమంలా పాటించాలని కోరారు. నిజామాబాద్ ఎఫ్‌డీవో సుధాకర్ రావు, ఎఫ్ఆర్వోలు సంజయ్, రవి మోహన్ భట్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండా ఏర్పాటుకు భూమిపూజ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో జాతీయ జెండాను ఏర్పాటు చేసేందుకు శుక్రవారం ఏకచక్ర సేవా సమితి, ఏకచక్ర తిరంగ కమిటీ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏక చక్ర సేవా సమితి, ఏక చక్ర తిరంగా కమిటీ ప్రతినిధులు మాట్లాడారు. త్వరిత గతిన త్రివర్ణ పతాకాన్ని ఏర్పాటు చేసేందుకు దిమ్మె నిర్మాణానికి భూమి పూజ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏక చక్ర సేవా సమితి, ఏక చక్ర తిరంగ కమిటీ ప్రతినిధులు అంకు మహేష్, జీవన్, పులి సాయిలు, ప్రజా ప్రతినిధులు శరత్ రెడ్డి, గంగాశంకర్, వినోద్ పట్వారీ, ఇమ్రాన్, మీర్ నజీర్‌అలీ, శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


భూమి పూజ చేస్తున్న నాయకులు

ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవం


చేపూర్‌లో కొమురం భీం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆదివాసీ నాయక్‌పోడు నేతలు

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలో పలుచోట్ల శుక్రవారం ఆదివాసీ నాయక్‌పోడు సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆదివాసి పోరాట యోధుడు కుమురం భీమ్ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పతాక ఆవిష్కరణ చేశారు. కుల దైవానికి పూజలు నిర్వహించారు. ప్రపంచ ఆదివాసీల ఐక్యత వర్ధిల్లాల్లి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పులువురు నాయకులు ప్రసంగించారు.


నవీపేటలో ..


నడ్కుడ గాదేపల్లిలో..


ముప్కాల్ మండలం రెంజర్లలో..


మాక్లూర్‌లో..

కబ్జాకు గురైన స్థలాలను గుర్తించాలి



ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో కబ్జాకు గురైన స్థలాలను గుర్తించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయం ఎదుట బీజేపీ నాయకులు ధర్నా నిర్వహించి ఆర్డీవో రాజాగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ఒక కమిటీ వేసి, విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, నాయకులు నూతుల శ్రీనివాస్‌రెడ్డి, కలిగోట గంగాధర్, జెస్సు అనిల్, తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు | తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	పాగల్ బీఎస్ కాదల్ (తెలుగు) – 02.15 భవనం 4.35, 10.20
స్క్రీన్-2 –	కమిటీ కుర్రోళ్లు – 12.30, 3.45, 07.00, 10.15
స్క్రీన్-3 –	మురారి (తెలుగు) – 11.05, 6.00, 10.00
స్క్రీన్-4 –	రాయన్ (తెలుగు) 11.40, 6.35, కల్కి 2898 ఏడీ (తెలుగు) – 2.50, 9.45